Viswabharathi wisewoods

**Subject: TELUGU** **CLASS : IX**

# 1. శాంతికాంక్ష

కవి తిక్కన సోమయాజి

## ప్రతిపదార్థములు

1. ఆ దుర్యోధనుడంత మాత్రమును జేయంజాలడో కాని, పెం
   పేదం గ్రూరతకోర్వరాదు, సిరి నాకేలందునే, గ్రాసవా
   సోదైన్యంబులు వచ్చు నా యరయునీ చుట్టాలకుం, గావునన్
   మోదంబందుట గల్గుగ్గౌరవులు నేముం బొంది శ్రీనొందినన్

**ప్రతిపదార్థం**

| | | |
|---|---|---|
| ఆ దుర్యోధనుడు | = | ఆ దుర్యోధనుడు |
| అంతమాత్రమును | = | ఆ మాత్రమైనా (ఆ ఐదూళ్ళు ఇవ్వడానికైనా) |
| చేయన్+చాలడు+ఓ | = | చేయలేడేమో |
| కాని | = | కాని |
| పెంపు | = | గౌరవం |
| ఏదన్ | = | నశించేటట్లు |
| క్రూరతకున్ | = | దుర్మార్గానికి |
| ఓర్వరాదు | = | సిద్ధపడలేను |
| సిరి | = | రాజ్యసంపద |
| నాకున్+ఏల | = | నాకెందుకు? |
| అందునే | = | అంటే |
| నా+అరయు | = | నేను బాగోగులు చూడవలసిన |
| ఈ చుట్టాలకున్ | = | ఈ నా బంధువులకు |
| గ్రాసవాస: | = | తిండికీ, బట్టకు, నివాసానికి |
| దైన్యంబులు | = | దుస్థితి |
| వచ్చున్ | = | కలుగుతుంది |

| | | |
|---|---|---|
| కారవులున్ | = | కాబట్టి |
| కౌరవులున్ | = | కౌరవులునూ |
| ఏమున్ | = | మేమునూ |
| పొంది | = | సంధి చేసుకొని |
| శ్రీన్ | = | రాజ్యసంపదను |
| ఒందినన్ | = | పొందితే |
| మోదంబు | = | సంతోషం |
| అందుట | = | లభించుట |
| కల్గున్ | = | కలుగుతుంది |

2.అక్కట! లాతులై(బగతైనను జంపన కోరనేల? యొం
డొక్క తెఱంగు లేదె? యది యొప్పదె? బంధుసుహృజ్జనంబు లా
దిక్కున నున్నవారు, గణుతింపక సంపదకై వధించి, దూ
ఱెక్కుట దోషమందుటను నీ దురవస్థల కోర్వవచ్చునే?

<u>ప్రతిపదార్థం</u>

| | | |
|---|---|---|
| అక్కట | = | అయ్యో |
| లాతులు+ఐనన్ | = | ఇతరులైనా |
| పగఱు+ఐనన్ | = | శత్రువులయినా |
| చంపన | = | చంపడమే |
| కోరన్+ఏల | = | కోరడం ఎందుకు? |
| ఒండు+ఒక్క | = | మరొక |
| తెఱంగు | = | మార్గము |
| లేదు+ఎ | = | లేదా? |
| అది | = | ఆ పద్ధతి |
| ఒప్పదె | = | తగినది కాదా? |
| బంధు | = | బంధువులూ |
| సుహృత్+జనంబులు | = | స్నేహితులూ |
| ఆ దిక్కునన్ | = | ఆ కౌరవుల పక్షంలో |

| | | |
|---|---|---|
| ఉన్నవారు | = | ఉన్నారు |
| గణుతింపక | = | (ఈ విషయం) లెక్కచేయక |
| సంపదకై | = | రాజ్యసంపద కోసం |
| వధించి | = | చంపి |
| దూఱు+ఎక్కుట | = | నిందను పొందుట |
| దోషము+అందుట | = | పాపాన్ని పొందటం |
| అను | = | అనేటటువంటి |
| ఈ దురవస్థలకున్ | = | ఈ కష్టాలకు |
| ఓర్వవచ్చును+ఏ | = | సహింపగలమా? |

3. పగ యడఁగించుటెంతయు శుభంబది లెస్స, యడంగునే పగం
బగ వగగొన్న మార్కొనక పల్కక యుండగ వచ్చునే? కడుం
దెగ మొదలెత్తి పోవఁ బగదీర్పగ వచ్చినఁ గ్రౌర్యమొందు నే
మిగతిఁ దలంచినం బగకు మేలిమి లేమి ధ్రువంబు గేశవా!

<u>ప్రతిపదార్థం</u>

| | | |
|---|---|---|
| కేశవా | = | కృష్ణా |
| పగ | = | విరోధం |
| అడగించుట | = | అణచి వేయడం |
| ఎంతయున్ | = | మిక్కిలి |
| శుభంబు | = | మేలైనది |
| అది | = | ఆ పద్ధతి |
| లెస్స | = | మంచిది |
| పగన్ | = | శత్రుత్వంతో |
| పగ | = | శత్రుత్వం |
| అడంగునే | = | తగ్గిపోతుందా? |
| పగగొన్నన్ | = | పగ కలిగితే |
| మార్కొనక | = | ఎదిరించక |
| పల్కక | = | మాట్లాడకుండా |

| | | |
|---|---|---|
| ఉండగవచ్చునే | = | ఉండడం వీలవుతుందా? |
| కడున్+తెగన్ | = | మిక్కిలి సాహసంతో |
| మొదలెత్తి పోవన్ | = | సమూలంగా నశించేటట్లు |
| పగ+తీర్పగన్ | = | పగ తీర్చుకోవడానికి |
| వచ్చినన్ | = | వస్తే |
| క్రౌర్యము | = | క్రూరత్వము |
| ఒందున్ | = | పొందవలసి వస్తుంది |
| ఏమి గతిన్ | = | ఏ విధంగా |
| తలంచినన్ | = | ఆలోచించినా |
| పగకు | = | శత్రుత్వానికి |
| మేలిమి | = | మంచిదనం |
| లేమి | = | లేకపోవడం |
| ధ్రువంబు | = | నిశ్చయము |

4. కావున శాంతిఁబొందుటయ కర్జము, దానదియట్టులుండె, శ్రీ
గావలెనంచు, బ్రోరితముగామియుఁగోరెద, మెల్ల సొమ్ములుం
బోవుటయుం గులక్షయము పుట్టుటయున్ వెలిగాగ నొండుమై
నేవిధినైనఁజక్కఁబడుటెంతయు నొప్పుఁజుమీ జనార్ధనా!

<u>పతిపదార్థం</u>

| | | |
|---|---|---|
| జనార్ధనా | = | కృష్ణా |
| కావునన్ | = | కాబట్టి |
| శాంతిన్ | = | శాంతిని |
| పొందుట+అ | = | పొందడమే |
| కర్జము | = | చేయదగినది |
| తాన్+అది | = | ఆ విషయం |
| అట్టలు+ఉండె | = | అలాగు ఉంది |
| శ్రీ | = | రాజ్యసంపద |
| కావలెను+అంచున్ | = | కావాలని అంటూ /కావాలనియు |

| | | |
|---|---|---|
| పోరితము | = | యుద్ధం |
| కామియున్ | = | కాకుండా ఉండడం |
| కోరెదము | = | కోరుకుంటున్నాము |
| ఎల్లసొమ్ములున్ | = | సమస్త సంపదలూ /సంపదలన్నీ |
| పోవుటయున్ | = | పోవడమూ |
| కులక్షయము | = | వంశనాశనం |
| పుట్టుటయున్ | = | జరగడమూ |
| వెలి+కాగన్ | = | లేకుండా |
| ఒండుమైన్ | = | మరోవిధంగా |
| ఏ విధిన్+ఐనన్ | = | ఏ రకంగానైనా |
| చక్కఁబడుట | = | సంధి కుదరడం |
| ఎంతయున్ | = | చాలా |
| ఒప్పున్+చుమీ | = | బాగుంటుంది సుమా! |

5. మనమునఁబక్షపాతగతి మాదెస మానుము ధర్మనీతి వ
ర్తనముల రెండు దిక్కుల హితంబును బెంపును గల్గునట్టి చొ
ప్పున విదురాది సజ్జనుల బుద్ధికి రానుచితంబు తోడి మె
ల్పునఁబరుసందనంబునను భూపతులెల్ల నెఱుంగ నాడుమీ!

<u>**ప్రతిపదార్థం**</u>

| | | |
|---|---|---|
| మనమునన్ | = | మనస్సులో |
| మా దెసన్ | = | మా మీద |
| పక్షపాత గతిన్ | = | పక్షపాత ప్రవర్తనను |
| మానుము | = | విడువుము |
| ధర్మ నీతి వర్తనముల | = | ధర్మాన్నీ, రాజనీతినీ అనుసరించే పద్ధతులలో |
| రెండుదిక్కులన్ | = | రెండు పక్షాల వారికీ |
| హితంబును | = | మేలూ |
| పెంపును | = | అభివృద్ధీ |
| కల్గు+అట్టి | = | కలిగేటటువంటి |

| | | |
|---|---|---|
| చొప్పునన్ | = | విధంగా |
| విదుర+ఆది | = | విదురుడు మొదలయిన |
| సత్+జనుల | = | మంచివారి యొక్క |
| బుద్ధికి, రాన్ | = | మనస్సుకు నచ్చే విధంగా |
| ఉచితంబుతోడి | = | తగిన విధంగా |
| మెల్పునన్ | = | మెత్తదనంతోనూ |
| పరుసంపదనంబునను | = | కాఠిన్యంతోనూ |
| భూపతులు+ఎల్లన్ | = | రాజులు అందరూ |
| ఎఱుంగన్ | = | గ్రహించేటట్లు |
| ఆడుమీ | = | మాట్లాడు |

**ప్రశ్నలు జవాబులు**

1. ధర్మరాజు శాంతి వచనాలను సొంత మాటల్లో రాయండి.

జ. ధర్మరాజు కృష్ణుణ్ణి కౌరవుల వద్దకు రాయబారిగా పంపుతూ ఈ విధంగా కృష్ణునితో శాంతివచనాలు మాట్లాడాడు

ఓ కృష్ణా! మా స్నేహితుడవైన నీవు రాయబారిగా వెళితే దుర్యోధనుడితో యుద్ధం చేయాల్సిన పనిలేదు. మా రాజ్యం మాకు దక్కుతుంది.

నేను అడిగిన ఐదూళ్ళు అయినా ఇస్తాడో లేడో తెలియదు. ఆ రాజ్యం కూడా నా బంధువులను పోషించడానికి అడుగుతున్నాను.

శత్రువులను అయినా చంపాలని కోరరాదు. యుద్ధం ఒక్కటే మార్గం కాదు. కౌరవులందరూ మా సన్నిహితులు. వారిని చంపి నేను పాపాలను పొందలేను.

శత్రుత్వం ఉంటే పామున్న ఇంటిలో ఉన్నట్లే పగ అనేది మంచిది కాదు. యుద్ధం వలన ధననష్టం,వంశనాశనం జరుగుతాయి. ఇలా జరగకుండా చూడాలి.

కృష్ణా! మాపై అధిక అభిమానం చూపవద్దు ఇరువైపులా మేలు జరిగేలా మెత్తగా, కఠినంగా మాట్లాడు.

కృష్ణా! నీకు మా ఇద్దరి గురించి తెలుసు. కార్యసాధన తెలుసు. మాటతీరు తెలుసు. నీకు ఉపాయాలు నేను చెప్పాలా హస్తినకు వెళ్ళిరా.

2. ధర్మరాజు యుద్ధం వల్ల కలిగే నష్టాలు చెప్పాడు కదా! ఈ రోజుల్లో కూడా యుద్ధాలు జరుగుతున్నాయి. యుద్ధాలు రాకుండా ఉండడానికి చేపట్టాల్సిప చర్యలేమిటి

జ. యుద్ధాలు రాకుండా ఉండడానికి క్రింది చర్యలు తీసుకోవాలి.

1. యుద్ధాలు వచ్చిన దేశనాయకులు చర్చించుకుని రాజీపడాలి.

2. దేశాలమధ్య ఆయుధపోటీలు ఆగిపోవాలి. ఆయుధ సామగ్రి, అణ్వాయుధాలు, యుద్ధనౌకలు కూడపెట్టరాదు

3. అమెరికా వంటి దేశాలు అణ్వాయుధాలను చిన్నదేశాలకు అందించరాదు.

4. యుద్ధాల వల్ల కలిగే సష్టాలను బాగా ప్రచారం చేయాలి.

5. ప్రపంచశాంతికి కృషి చేసిన మహనీయులు గాంధీజీ, నెల్సన్ మండేలా, అరాఫత్ వంటివారి శాంతిబోధనలను అన్ని దేశాలూ పాటించాలి.

6. ఐక్యరాజ్యసమితి లోని దేశాలన్నీ అన్నదమ్ముల్లా ఉండి, వారి తగవులను ప్రపంచన్యాయస్థానం ద్వారా పరిష్కరించుకోవాలి.

## సందర్భసహితవాక్యాలు

1. దూఱెక్కుట దోషమందుట నీ దురవస్థల కోర్వవచ్చునే!

**పరిచయం** : ఈ వాక్యం తిక్కన రచించిన మహాభారతం ఉద్యోగపర్వం నుండి గ్రహించిన శాంతికాంక్ష అను పాఠం లోనిది

**సందర్భం** : ధర్మరాజు శ్రీకృష్ణున్ని కౌరవుల వద్దకు రాయబారిగా పంపేటప్పుడు ఇతరులను చంపాలనుకుంటే దోషాలు కలుగుతాయని తెలుపు సందర్భంలోనిది.

**భావం** : ఇతరులను చంపితే పాపాలను, నిందలను పొందవలసివస్తుంది. ఇటువంటి చెడు పరిస్థితులను తట్టుకోలేమని భావం.

2. పామున్న ఇంటిలో ఉన్నయట్ల

**పరిచయం** : ఈ వాక్యం తిక్కన రచించిన మహాభారతం ఉద్యోగపర్వం నుండి గ్రహించిన శాంతికాంక్ష అను పాఠం లోనిది

**సందర్భం** : శత్రుత్వం అనేది ఎంతో ప్రమాదమైనదని ధర్మరాజు శ్రీకృష్ణునితో పలికిన సందర్భంలోనిది.

**భావం** : శత్రుత్వం ఉంటే పామున్న ఇంటిలో ఉన్నట్లే. ప్రశాంతత ఉండదు అని భావం.

3. పరుసదనంబునను భూపతులెల్ల నెఱుంగ నాడుమీ!

**పరిచయం** : ఈ వాక్యం తిక్కన రచించిన మహాభారతం ఉద్యోగపర్వం నుండి గ్రహించిన శాంతికాంక్ష అను పాఠం లోనిది

**సందర్భం** : ధర్మరాజు శ్రీకృష్ణుని కౌరవుల వద్దకు రాయబారిగా పంపుతూ ధర్మాన్ని, నీతిని పాటించి ఇరువురికి మంచిజరిగేలా చూడమని తెలుపు సందర్భంలోనిది.

**భావం** : విదురుడు మొదలైన సజ్జనుల మనసుకు నచ్చే విధంగా మృదువుగా, కఠినంగా అక్కడ రాజులందరికీ అర్థమయ్యేలా మాట్లాడని ధర్మరాజు కృష్ణునితో చెప్పెనని భావం

4. పొమ్మెవ్వడ నేను నీకు బుద్ధులు సెప్పన్

**పరిచయం :** ఈ వాక్యం తిక్కన రచించిన మహాభారతం ఉద్యోగపర్వం నుండి గ్రహించిన శాంతికాంక్ష అను పాఠం లోనిది

**సందర్భం :** శ్రీకృష్ణుని లోకజ్ఞానం గురించి ధర్మరాజు ప్రశంసిస్తున్న సందర్భంలోనిది.

**భావం :** నీకు ఉపాయాలు చెప్పడానికి నేనెంతటివాడిని అని ధర్మరాజు శ్రీకృష్ణునితో అన్నాడని భావం.

**వ్యాకరణాంశాలు**

**పర్యాయపదాలు**

1. మిత్రుడు - స్నేహితుడు, చెలికాడు, సఖుడు
2. మోదము - సంతోషం, ఆనందం
3. ధరిత్రి - భూమి, పుడమి
4. పోరితము - యుద్ధము, సమరము
5. గ్రాసము - ఆహారము, తిండి
6. శ్రీ - సంపద, ఐశ్వర్యము

**ప్రకృతి వికృతి**

1. కార్యము - కర్జము
2. బంధువు - బందువు
3. ఆశ్చర్యము - అచ్చెరువు
4. శ్రీ - సిరి
5. గ్రాసము - గాసము
6. ధర్మము - దమ్మము

**వ్యతిరేకపదాలు**

1. శాంతి × అశాంతి
2. మిత్రుడు × శత్రువు
3. కీడు × మేలు
4. కలిమి × లేమి
5. హితం × అహితం
6. సజ్జనుడు × దుర్జనుడు
7. నీతి × అవినీతి
8. చింత × నిశ్చింత

## 2. ప్రేరణ

**లఘు ప్రశ్నలు జవాబులు**

1. ఇతరుల్ని అర్థం చేసుకున్నవాడు జ్ఞాని ఈ వాక్యంపై మీ అభిప్రాయం రాయండి.

జ. సాధారణంగా మనం చెప్పిందే సరైనది అని వాదిస్తుంటాము. అయితే ఎదుటివారు వారి అనుభవాల ఆధారంగా మాట్లాడతారు. వారెందుకలా మాట్లాడుతున్నారో అర్థం చేసుకోవాలి. అలా అర్థం చేసుకున్నవాడే నిజమైన జ్ఞానం కలవాడు. ఇతరులు చెప్పింది వినకుండా మొండిగా వాదించేవాడు అజ్ఞాని వారు చెప్పింది విని, తప్పులుంటే సరిచేయాలి లేదా వారు చెప్పింది పాటించాలి. అటువంటి వాడే జ్ఞాని.

2. కోరిక, నమ్మకం, ఆశపెట్టుకోవడం అనే మూడు అంశాల మీద ఎందుకు పట్టు సాధించాలి?

జ. మనం ఏదైనా సాధించాలంటే ముందుగా దానిని బలంగా కోరుకోవాలి ఉదాహరణకు నీవు డాక్టర్ కావాలని కోరుకుంటే దాని కోసం ఎక్కువ ప్రయత్నం చేస్తావు. అలాగే అది ఎలాగైనా సాధిస్తామనే ఆత్మ విశ్వాసం ఉండాలి. ఆత్మ విశ్వాసం లేనివాడు దేనినీ సాధించలేడు.

ఆ కోరికను ఎప్పటికైనా సాధిస్తామని ఆశ పెట్టుకోవాలి. ఆ ఆశ అనేది దృఢమైనదిగా ఉండాలి. అప్పుడే మనం ఏదైనా సాధించగలము. కాబట్టి కోరిక, నమ్మకం, ఆశపెట్టుకోవడం అనే వాటిపై పట్టు సాధించాలి.

3. తమ విద్యార్థుల జ్ఞానతృష్ణను తమ చైతన్యంతో, అకుంఠిత సంకల్పంతో సంతృప్తి పరచడమే! ఈ మాటలు ఎవరినుద్దేశించినవి దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?

జ. ఈ మాటలు కలాంగారి ఎమ్.ఐ.టి విద్యాభ్యాసం నాటి ముగ్గురు గురువులకు సంబంధించినవి. అబ్దుల్ కలాం గారు ఎమ్.ఐ.టి చదివేటప్పుడు ప్రొఫెసర్ స్పాండర్, ప్రొఫెసర్ కే.ఏ.వి పండలై, ప్రొఫెసర్ నరసింగరావు గారు అనే ముగ్గురు ఉపాధ్యాయులు బోధించారు. ఈ ముగ్గురి ప్రోత్సాహం వలననే కలాంగారు సాంకేతిక ప్రతిభను పొందారు. వీరు తమ విద్యార్థులకు తమ చైతన్యంతో, అకుంఠిత సంకల్పంతో జ్ఞానాన్ని అందించేవారు.

గురువులు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి జ్ఞానాన్ని అందించి ప్రోత్సహిస్తుండాలి అదే విద్యార్థులను ముందుకు నడిపిస్తుంది కలాంగారి ముగ్గురు గురువులు ఇలా చేశారు కనుకనే కలాంవంటి విద్యార్థులను తయారు చేశారు.

4. ప్రొఫేసర్ శ్రీనివాసన్ అప్పగించిన పనిని పూర్తిచేసే సమయంలో కలాం స్థానంలో మీరుంటే ఏం చేసేవారు?

జ. ప్రొఫేసర్ శ్రీనివాసన్ కలాం గారిని మూడు రోజులలో విమాన నిర్మాణం డిజైన్ పూర్తి చేయకపోతే స్కాలర్‌షిప్ ఆపేస్తామని ఆదేశించారు. దానితో కలాం నిద్రాహారాలు మాని విమాన డిజైన్ పూర్తి చేసి శ్రీనివాసన్‌గారిచే మెప్పు పొందారు.

అటువంటి పరీక్ష నాకు వస్తే భయపడతాను? ఎలా చేయాలో అని స్నేహితులను తల్లిదండ్రులను సలహా అడుగుతాను. మరింత సమయం కావాలని అడుగుతాను. కలాం గారి వలె నిద్రాహారాలు మాని, ధైర్యంగా, ఒంటరిగా పని పూర్తి చేయలేను.

## వ్యాస ప్రశ్నలు జవాబులు

1. కలాం తన ఆశయ సాధనలో ఎలా కృతకృత్యుడయ్యారు మీ సొంత మాటల్లో రాయండి.

జ. కలాం హైస్కూల్‌లో చదివేటప్పుడు తన ఉపాధ్యాయుడు సోలోమోన్ జీవితంలో మన ఆశయాలను సాధించుకునే విధాననమును తెలియచేశాడు. కోరిక, నమ్మకం, ఆశపెట్టుకోవడం అనే మూడు అంశాల పట్టు సాధిస్తే జీవితంలో విజయం సాధించవచ్చని బోధించాడు. తరువాత పై చదువులకు వెళ్ళినప్పుడు కలాంకి విజయం సాధించాలని పట్టుదల అధికమైనది.

కలాం డిగ్రి చదివేటప్పుడు ఇంగ్లీషుపైగల ఆసక్తితో ఎన్నో గొప్ప ఇంగ్లీషు పుస్తకాలు చదివేవాడు. అదే సమయంలో ఫిజిక్స్‌పై ఆసక్తి ఏర్పడింది. కలాంకు చిన్నప్పటి నుండి ఆకాశంలో ఎగరాలని కోరిక ఉండేది.

కలాం ఎమ్.ఐ.టి కాలేజిలో ఎరోనాటికల్ ఇంజనీరింగులో చేరాడు. కలాంకు తన సోదరి డబ్బు సహాయం చేసింది. ఎమ్.ఐ.టిలో కలామ్‌కు ప్రొఫెసర్లు చక్కగా బోధించడం వలన ఏరోనాటిక్స్ పట్ల ఎంతో జ్ఞానం లభించింది. క్రమంగా ఏరోనాటిక్స్ పట్ల పూర్తి అవగాహన లభించింది విమానాల నిర్మాణం గురించి తెలిసింది.

కలాం రెండు రోజుల్లో ప్రాజెక్టుపని పూర్తి చేసి ప్రొ. శ్రీనివాసన్‌గారి మెప్పు పొందారు. వీడ్కోలు సభలో ప్రొ.స్పాండర్‌గారు కలామ్‌ను తన ప్రక్కన కుర్చోపెట్టుకుని ఫొటోదిగారు. వ్యాసరచన పోటీలోబంగారుపతకం గెల్చుకున్నారు. కలాం హిందూస్థాన్ ఏరోనాటిక్స్‌లో ట్రైనింగ్ చేసి అనుభవాన్ని పొందారు. తరువాత వైమానికదళంలో ఉద్యోగిగా చేరి మంచి పేరు పొందారు. ఈ విధంగా కలాం ఆశయ సాధనలో కృతకృత్యుడయ్యాడు.

2. కలాం విద్యాభ్యాసం ఏ విధంగా కొనసాగిందో మీ సొంతమాటల్లో రాయండి.

జ. కలాం రామనాథపురంలో హైస్కూలు విద్యను చదివారు. ఆ పాఠశాల ఉపాధ్యాయుడు సోలోమోన్ జీవితంలో ఆశయాన్ని సాధించే విధానం బోధించాడు తరువాత స్క్వారట్జ్ పాఠశాలలో చేరి పాఠశాల విద్య పూర్తిచేసి, తిరుచునాపల్లిలో ఇంటర్మీడియట్, డిగ్రీ చదివారు. ఆ రోజుల్లోనే కలాంకు ఫిజిక్స్‌పై ఆసక్తి కలిగింది. కలాం ఆంగ్ల గ్రంథాలు, తత్వశాస్త్ర గ్రంథాలు చదివారు.

కలాం ఎమ్.ఐ.టి కాలేజీలో ఏరోనాటికల్ ఇంజనీరింగులో చేరాడు. కలాంకు తన సోదరి డబ్బు సహాయం చేసింది. ఎమ్.ఐ.టలో కలామ్‌కు ప్రొఫెసర్లు చక్కగా బోధించడం వలన ఏరోనాటిక్స్ పట్ల ఎంతో జ్ఞానం లభించింది. క్రమంగా ఏరోనాటిక్స్ పట్ల పూర్తి అవగాహన కలిగింది. విమానాల నిర్మాణాంశాల ప్రాముఖ్యం కలాంగారికి తెలిసింది.

ప్రొ. శ్రీనివాసన్‌గారి ఆజ్ఞపై రెండు రోజుల్లో విమాననిర్మాణండ్రాయింగ్ పూర్తి చేసి మంచిపేరు పొందారు. ప్రో.స్పాండర్ కలాంను తన బెస్ట్ స్టూడెంట్ అన్నారు. కలాం కృషి ఉపాధ్యాయులకు మంచిపేరు తెస్తుందని అన్నారు. కలాం హిందూస్థాన్‌ఏరోనాటిక్స్‌లో ట్రైనీగా చేరి మంచి అనుభవం పొందారు. ఈ విధంగా కలాం విద్యాభ్యాసం కొనసాగింది.

3. "మనమే విమానాన్ని తయారు చేసుకుందాం" అన్న వ్యాసంలో అబ్దుల్ కలాం ఏమి రాసి ఉంటారు?

జ. అబ్దుల్ కలాం చదువుకునే రోజులనాటికి భారతదేశంలో విమానాల తయారీ లేదు. విడిభాగాలు తెచ్చి బెంగుళూరులో విమానాలను తయారు చేసేవారు. కలాంకు చిన్నప్పటినుండి ఆకాశంలో ఎగరాలనీ, విమానంలో తిరగాలనీ కోరిక ఉండేది.

కలాం తన కోరికకు తగ్గట్టుగానే ఎమ్.ఐ.టిలో ఏరోనాటిక్ ఇంజనీరింగులో చేరి విమానాల నిర్మాణం గురించి అన్ని విషయాలూ నేర్చుకున్నారు మరియు గ్రహించారు. కలాం తక్కువ ఖర్చుతో విమానం నిర్మించవచ్చనీ, విమానాల దిగుమతుల ఖర్చులు తగ్గించుకోవచ్చనీ వ్రాసి ఉంటారు. మనదేశ ఇంజనీర్లకు ఆర్థికసహాయం అందిస్తే వారే విమానాలు నిర్మించగలరనీ కలాంగారు వ్యాసంలో వ్రాసి ఉంటారు. తక్కువ ఖర్చుతో యుద్ధవిమానాలు, హెలికాప్టర్లు నిర్మించవచ్చునని సోదాహరణంగా కలాంగారు వ్రాసి ఉంటారు.

<u>సందర్భసహితవాక్యాలు</u>

1. విశ్వాసంతో నువ్వు నీ విధిని కూడా తిరిగి రాయగలవు.

**పరిచయం :** ఈ వాక్యం ఎ.పి.జె. అబ్దుల్‌కలాం రచించిన ఒకవిజేతా అత్మకథ నుండి గ్రహించిన ప్రేరణ అను పాఠం లోనిది

**సందర్భం :** అబ్దుల్‌కలాంకు సోలోమోన్ అనే ఉపాధ్యాయుడు జీవితం గురించి మంచిప్రేరణ ఇచ్చేవాడని కలాం చెప్తున్న సందర్భంలోనిది.

**వివరణ :** విశ్వాసంతో ఏ పని చేసినా విజయం పొందగలవని కలాంకు తన ఉపాధ్యాయుడు చెప్పాడని భావం

2. వివేకం లేని విజ్ఞానం ప్రయోజన శూన్యం

**పరిచయం :** ఈ వాక్యం ఎ.పి.జె. అబ్దుల్‌కలాం రచించిన ఒకవిజేతా అత్మకథ నుండి గ్రహించిన ప్రేరణ అను పాఠంలోనిది

**సందర్భం :** కలాం విద్యాభ్యాసానికి తన కుటుంబపరిస్థితులు తన చదువుకి ఆటంకం కలిగించలేదని తెలిపిన సందర్భంలోనిది

**వివరణ :** ఇతరులను అర్థం చేసుకున్నవాడు జ్ఞాని తనను తాను తెలుసుకున్నవాడు వివేకి. వివేకం లేని విజ్ఞానం వల్ల ప్రయాజనం లేదని భావం

3. నా స్కాలర్‌షిప్పే నా జీవన భాగ్యరేఖ

**పరిచయం :** ఈ వాక్యం ఎ.పి.జె. అబ్దుల్‌కలాం రచించిన ఒకవిజేతా అత్మకథ నుండి గ్రహించిన ప్రేరణ అను పాఠంలోనిది

**సందర్భం :** కలాం విమాన నిర్మాణం డ్రాయింగ్ వేస్తుండగా ప్రొ. శ్రీనివాసన్ పరిశీలించి ఏమీ బాగోలేదనీ, మూడు రోజుల సమయంలో పూర్తి చేయమన్నాడని తెలిపిన సందర్భంలోనిది.

**వివరణ :** స్కాలర్‌షిప్పె రాకపోతే తనకు దిక్కులేదనీ, అదే తన జీవనభాగ్యరేఖ అని కలాం తెలిపెనని భావం.

4. నీ పరిశ్రమ నీ ఉపాధ్యాయులకి భవిష్యత్తులో మంచి పేరు తేవడానికి ఉపకరిస్తుంది.

**పరిచయం :** ఈ వాక్యం ఎ.పి.జె. అబ్దుల్‌కలాం రచించిన ఒకవిజేతా అత్మకథ నుండి గ్రహించిన ప్రేరణ అను పాఠంలోనిది

**సందర్భం :** ఎమ్.ఐ.టిలో వీడ్కోలు సభ సందర్భంగా ఫోటో దిగేటప్పుడు ప్రో.స్పాండర్ వెనుక వరుసలో ఉన్న తనను పిలిచి పక్కన కుర్చోమన్నారని కలాం తెలిపిన సందర్భంలోనిది.

**వివరణ :** ప్రో.స్పాండర్ కలాంతో నువ్వు నా బెస్ట్‌స్టూడెంట్, నీ పరిశ్రమ రాబోయేకాలంలో నీ ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చిపెడుతుంది అని అన్నాడని భావం.

# వ్యాకరణాంశాలు

## పర్యాయపదాలు

1. మాత - తల్లి, జనని, అమ్మ
2. ఆశ - కోరిక, వాంఛ, ఇచ్ఛ
3. ఆకాశం - గగనం, నింగి, దివి
4. పురము - పట్టణం, నగరం, పురి
5. జీవితము - బ్రతుకు, జీవనము
6. ఉపాధ్యాయుడు గురువు, ఒజ్జ, అధ్యాపకుడు

## ప్రకృతి వికృతి

1. స్థిరము - తిరము
2. పంక్తి - బంతి
3. విద్య - విద్దె
4. శిష్యుడు - సిసువుడు
5. కాలము - కారు
6. ఆశ - ఆస

## వ్యతిరేకపదాలు

1. నమ్మకం × అపనమ్మకం
2. విశ్వాసం × అవిశ్వాసం
3. మితం × అమితం
4. విజయం × పరాజయం
5. ఆసక్తి × అనాసక్తి
6. పురోగతి × తిరోగతి